క్లుప్తంగా

సీఎం సహాయ నిధి పేదలకు వరం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్



బాధితుడికి చెక్కు పంపిణీ చేస్తున్న శేఖర్

దుద్యాల్: సీఎం సహాయ నిధి పేదలకు వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ పేర్కొన్నారు. సంత్రకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నన్యా నాయక్ తండాకు చెందిన చందర్ నాయక్‌కు మంజూరైన రూ. 60వేల చెక్కును ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్‌తో కలిసి ఆయన మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్ నాయక్, రతన్ నాయక్, హీరామన్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ఏడీఏ శంకర్ రాథోడ్



రైతునేస్తం కార్యక్రమాన్ని రైతులతో కలిసి వీక్షిస్తున్న శంకర్ రాథోడ్

దుద్యాల్: రైతులు పండించిన పంటలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కొడంగల్ ఏడీఏ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోలేపల్లి రైతు వేదికలో ప్రసారమైన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ప్రస్తుతం పండించిన పంటల ఆధారంగా రైతు బంధు జమ అవుతుందని గుర్తు చేశారు. ప్రతీ గ్రామంలో పంటల నమోదు చేసుకోవడానికి వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉన్నారని, వారిని సంప్రదించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ధాన్యం అమ్ముకునేసమయంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మాణికేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

ఫారెస్టు కార్యాలయ సిబ్బందికి వినతి



వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు, కొత్తూరు యువకులు

కొడంగల్ రూరల్: అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మంగళవారం ఫారెస్టు కార్యాలయ సిబ్బందికి ప్రజా సంఘాల నాయకులు, కొత్తూరు గ్రామ యువకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఫారెస్టు కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని వినతిపత్రంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చంద్రయ్య, కె.లక్ష్మయ్య, జె.బాలప్ప, రమేశ్‌బాబు, బాలప్ప, చందు, రాజు, దేవేందర్‌గౌడ్, భీమప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలి

దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సభ్యుడు యాదయ్య



ఏఓ రాజశేఖర్‌కు వినతిపత్రం అందిస్తున్న దివ్యాంగుల కమిటీ సభ్యులు

చేవెళ్ల: దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, రూ.6వేలు పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సభ్యుడు యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ రాజశేఖర్‌కు మంగళవారం కమిటీ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచుతామని మాటతప్పిందన్నారు. వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌లను పెంచటంతో పాటు కొత్త వారికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బోడ శ్రీనివాస్, మొయినాబాద్ మండల నాయకులు కుమార్, రజినికాంత్ ఉన్నారు.



దౌల్తాబాద్: పూజలో టీఎంపీఎస్ కొడంగల్ ఇన్‌చార్జి హన్మంతు తదితరులు



కొడంగల్ రూరల్: అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, భక్తులు

కొనసాగుతున్న దేవీ నవరాత్రోత్సవాలు

దుర్గామాత నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌ల్లో ఏర్పాటు చేసిన ఆయా మండపాల్లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. అక్కడికి వస్తున్న భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం గాయత్రీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



తాండూరు టౌన్: ఎల్‌ఈడి బల్బులతో దుర్గామాత మండపం



ధారూరు: గాయత్రీదేవి అవతారంలో అమ్మవారు



అనంతగిరి: వైభవలక్ష్మి ఆలయంలో బాలాత్రిపుర సుందరిగా అమ్మవారు



దోమ: దుర్గామాతకు పూజలు చేసిన మహిళలు, భక్తులు



తాండూరు రూరల్: గౌతపూర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న యువకులు



దుద్యాల్: హస్నాబాద్‌లో పూజలు అందుకుంటున్న అమ్మవారు



నవాబుపేట: నారెగూడలో పూజలు చేస్తున్న మహిళలు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

దుద్యాల్: మండల పరిధిలోని హకీంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ వందన పేర్కొన్నారు. మంగళవారం స్వస్థనారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఆధర్యంలో ముక్కు, చెవి, గొంతు పరీక్షలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి రోగులు పరీక్షలు చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో 84 మందికి ముక్కు, చెవి, గొంతుకు సంబంధించిన చికిత్సలు పూర్తి చేసినట్లు డాక్టర్ వందన తెలిపారు. డాక్టర్ జ్యోతి, డాక్టర్ దివ్య, సూపర్‌వైజర్ వజ్రమాల, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, షాహేద బేగం, హకీంపేట్, దుద్యాల్, ఈర్లపలి, గౌరారం క్లస్టర్లకు చెందిన ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రోగిని పరీక్షిస్తున్న డాక్టర్

హెల్మెట్ తప్పనిసరి

ఏఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

మోమిన్‌పేట: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి నడపాలని ఏఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏజీఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు పాటించాలన్నారు. సంభవించిన ప్రమాదాల్లో ఎక్కువగా హెల్మెట్ ధరించనివారే మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ సీటు బెల్టు వేసుకొని కారు డ్రైవింగ్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలను అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల కమిటీ ఎన్నిక

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ సమీపంలో గల ఓ హాల్‌లో మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు శివలింగంగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎం.శశిధర్, ఉపాధ్యక్షులుగా అజీజ్‌నగర్ రాజేందర్‌రెడ్డి, సందీప్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహ, కోశాధికారిగా మధుసాగర్, కుటుంబ భరోసా సభ్యులుగా చిలుకూరి నాగరాజు, జాయింట్ సెక్రటరీగా శ్రావణ్, ముఖ్య సలహాదారులుగా పలువురు ఏకగ్రీవంగా ఎన్నుకొని సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫొటో, వీడియోగ్రాఫర్ల సభ్యులందరూ సంక్షేమ, ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటో, వీడియోగ్రాఫిలో ఎంతో టెక్నాలజీ పెరిగిపోయిందన్నారు. దానిని అనుసంధానం చేసుకునేందుకు తరగతి శిక్షణలు ఏర్పాటు చేసుకుందామన్నారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఫొటోగ్రాఫర్ల సంఖ్య పెరిగిపోతున్న నేపథ్యంలో పోటీతత్వానికి తగ్గట్లు ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో విష్ణుగౌడ్, బండ్లగూడ శ్రీధర్, వడ్ల రమేష్‌చారి, మాజీ అధ్యక్షుడు మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు, అభిమానులు



నవాబుపేట: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యాదయ్య

రక్తదాన శిబిరం ఏర్పాటు

తాండూరు టౌన్: మండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పలువురు నేతలు హైదరాబాద్‌లో ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూలమాలతో సన్మానించారు. యువ నాయకుడు బిర్కట్ రఘు ఆధ్వర్యంలో తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రోగులు, వారి బంధువులకు అల్పాహారం పంపిణీ చేశారు. పట్నం మహేందర్‌రెడ్డిని కలిసిన వారిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి, నాయకులు కరణం పురుషోత్తం రావు, రవిగౌడ్, వడ్డే శ్రీనివాస్, అబ్దుల్ రవూఫ్, తాటికొండ పరిమళ్, రవీందర్, విష్ణువర్ధన్ రెడ్డి, భగవాన్, పునీత్, శివానంద్ తదితరులు ఉన్నారు.

నవాబుపేట: ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు చిట్టెపు మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అనంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తాండూరు రూరల్: ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెద్దేముల్ మండలం గాజీపూర్‌కు చెందిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి నగరంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, డీవై నర్సిములు, రుద్రారం అంజిల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మరిన్ని పదవులు చేపట్టాలి

బషీరాబాద్: మండలానికి చెందిన పలువురు నాయ కులు మహేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపా రు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. మహేందర్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టా లని అజయ్ ప్రసాద్ తదితరులు ఆకాంక్షించారు.



తాండూరు రూరల్: శుభాకాంక్షలు తెలుపుతున్న గాజీపూర్ నారాయణరెడ్డి తదితరులు



బషీరాబాద్: పుష్పగుచ్ఛం అందజేస్తున్న అజయ్‌ప్రసాద్ తదితరులు

ఆధ్యాత్మిక చింతనతో భక్తిభావం

- ధార్మిక సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ హీరాలాల్
- సామూహిక యజ్ఞ కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- గరికపాటి నరసింహారావుగారిచే ప్రవచనాలు



మాట్లాడుతున్న హీరాలాల్

కొడంగల్ రూరల్: ఆధ్యాత్మిక చింతనతో భక్తిభావం పెంపొందుతుందని ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ హీరాలాల్ పేర్కొన్నారు. పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న సామూహిక యజ్ఞం విజయవంతం చేయాలని డాక్టర్ హీరాలాల్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 16, ఆదివారం ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు మళయాళస్వామి ఆశ్రమ పీఠాధిపతులు దయానందగిరి స్వాములచే 108మంది దంపతులు సామూహిక యజ్ఞం, విష్ణు సహస్ర నామపారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. 10గంటల నుంచి 12గంటల వరకు ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావుచే దివ్య ప్రవచనామృతం ఉంటుందని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 1–30గంటల నుంచి దయానందగిరి స్వాములచే ప్రవచనాలు, ఇతరుల ఉపన్యాసాలు, భజన ఉంటుందని వివరించారు. సామూహిక యజ్ఞంలో పాల్గొనదలచినవారు హీరాలాల్, సభ్యుడు తుకారం వద్ద పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యుడు పాండురంగయ్య, చందూలాల్, ఆవుల రాములు, కె.నారాయణ, బాకారం మల్లయ్య, బాకారం మొగులయ్య, హకీమ్ బాల్‌రాజ్, తుకారం, వెంకటప్ప, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరబస్తీలో తాగునీటి సరఫరా

సాక్షి ఎఫెక్ట్..



తాగునీటి సరఫరాను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ నాగార్జున, తదితరులు

తాండూరు రూరల్: తాండూరు మండలం కోట బాసుపల్లిలోని వడ్డెరబస్తీ 9, 10వ వార్డులో 'తాగు నీటికి తిప్పలు' అనే కథనం సెప్టెంబర్ 17 బుధవారం ప్రచురితమైంది. దీనికి మాజీ వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాం రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్వ నాగార్జున స్పందించారు. మంగళవారం 9వ వార్డులో కొత్త బోరు మోటార్‌ను ఏర్పాటు చేయించి పైప్‌లైన్‌ను ట్యాంకుకు అమర్చారు. తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. 10వ వార్డులో కూడా నీటి సరఫరా కొనసాగుతుంది. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్‌లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తమ సమస్యను వెలుగులోకి తెచ్చిన సాక్షి దినపత్రికకు కూడా వడ్డేరబస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

నేడు వైద్య శిబిరం

బంట్వారం: స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా బుధవారం బంట్వారం పీహెచ్‌సీలో నేత్ర వైద శిబిరం నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ మజీద్‌ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన రోరారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కులకచర్ల వైద్యాధికారి కిరణ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 8రకాల వైద్య సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ అండ్ ప్రసూతి, సాధారణ, బోన్స్ శస్త్రచికిత్స, చిన్న పిల్లలకు, చర్మ సంబంధిత, కంటి, చెవి, ముక్కు, గొంతు ఈ శిబిరంలో సేవలు అందిస్తారని వివరించారు. కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్ హరినాథ్ నెహ్రూ ఒక ప్రకటనలో తెలిపారు. లయన్స్‌క్లబ్, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, లయన్ కందూరి రాంరెడ్డి కంటి ఆస్పత్రి ఎనుగొండ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కంటిలో పొర(శుక్లాలు) వచ్చిన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్షలో కంటి శుక్లాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే ఎనుగొండ కందూరు రాంరెడ్డి ఆస్పత్రిలో చేస్తారని వివరించారు. అనంతరం మందులు, భోజనం, రవాణా ఖర్చులు ఇస్తారని తెలిపారు. వైద్య పరీక్షలకు హాజరయ్యే వారు ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, లేదా ఏదైనా గుర్తింపుకార్డు జిరాక్స్‌ను వెంట తెచ్చుకోవాలని కోరారు.

తాండూరు రూరల్: పెద్దేముల్‌లోని హన్మపూర్‌లో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎల్ఎస్ఆర్ యువసేన వ్యవస్థాపకుడు లొంక నర్సిములు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్ఎస్ఆర్ యువసేన, హైదరాబాద్‌లోని శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చౌడాపూర్ గౌడ సంఘం ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న నియోజకవర్గ నాయకులు

కుల్కచర్ల: చౌడాపూర్ మండల గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం నియోజకవర్గ గౌడ సంఘ నాయకుల ఆధ్వర్యంలో నూతన గౌడ సంఘాన్ని ప్రకటించారు. చౌడాపూర్ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా బాలరాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా వెంకట్రాములు, సత్యయ్యలను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ..గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, మాజీ అధ్యక్షుడు జోగు వెంకటయ్య, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, నాయకులు పెంటమీది వెంకటయ్య, మహేశ్వరం రాములు, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

యాలాల: గోరేపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జగన్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మంగళవారం ఎంపీడీఓ పుష్పలీలకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతీ సారి నిర్వహించనున్న జాతీయ పండుగలతో పాటు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఉద్దేశపూర్వకంగానే గైర్హాజరవుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, తమతో అవహేళనగా మాట్లాడుతున్నా ఎఫ్ఏపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బలరాం, రమేశ్, నర్సింహులు, నరేశ్, రాములు, చంద్రప్ప పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే!

అధ్వానంగా లక్నాపూర్ రోడ్డు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



లక్నాపూర్ రోడ్డు పరిస్థితి

పరిగి: గ్రామీణ రహదారులు రోజురోజుకు అధ్వానంగా మారుతున్నాయి. ముఖ్యంగా చినుకు పడితే చిత్తడిగా తయారవుతున్నాయి. అలంటి రహదారులపై ప్రజలు, వాహనదారులు ప్రయాణించాలంటే ఇబ్బందులకు గురవుతున్నట్లు చెబుతున్నారు. పాడైన రోడ్లను చూసేవారు కానీ, మరమ్మతులు చేయించాలని ముందుకొచ్చి పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పరిగి మండలంలోని లక్నాపూర్ బురదగా మారింది. ఈ రోడ్డుగుండా రాకపోకలు చేయాలంటే అష్టకష్టాలు పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఆ వంక కూడా చూడడం లేదని ఆయా గ్రామాల ప్రయాణికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ రోడ్లను బాగుచేయించాలని కోరుతున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
వెంకటరమణ-9912220528
Md. జకీర్-9705188854